క్లుప్తంగా

నేత్రపర్వం.. గోదారంగనాథుల కల్యాణం



మన్సూరాబాద్‌: నాగోలు డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథ స్వామివార్ల కల్యాణోత్సవం గురువారం కనుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, హనుంతరావు, యాదగిరి, రవి, మురళీ, రమణమూర్తి, ప్రసాద్, కృష్ణమూర్తి, రమేష్, కేశవులు, రామకృష్ణ, అర్చకులు బాల మురళీశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచింజేసిన వైజ్ఞానిక ప్రదర్శన



మొక్కల ఆవశ్యకతను వివరిస్తున్న విద్యార్థి

చంచల్‌గూడ: వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులోని సృజనాత్మక ప్రతిభను వెలికి తీయవచ్చని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్ అన్నారు. గురువారం కుర్మగూడ డివిజన్ సాయిలాల్‌తోటలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. శిశుమందిర్ విద్యాపీఠం సభ్యులు డాక్టర్ కృష్ణారెడ్డి, నిరంజన్‌యాదవ్, తంగెళ్ల సుధీర్, రాకేష్, వెంకట్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

వివేకానంద జీవితం యువతకు ఆదర్శం: జస్టిస్ చంద్రకుమార్



అంజలి ఘటిస్తున్న జస్టిస్ చంద్రకుమార్

హస్తినాపురం: స్వామి వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. గురువారం వివేకానంద జయంతి సందర్భంగా హస్తినాపురం చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, రాగిఫణి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగోలు అభివృద్ధికి నిధులివ్వాలని వినతి



నాగోలు: నాగోలు డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్‌ను నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అయ్యప్ప కాలనీ, త్యాగరాయ కాలనీ, మాన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్, శ్రీరామాంజనేయ కాలనీలో సీసీ రోడ్డు వేయాలని, ఆప్కో కాలనీ, నరసింహస్వామి నిధులివ్వాలని కోరారు.

కార్పొరేటర్ శ్రీవాణిపై పోలీసులకు ఫిర్యాదు

దిల్‌సుఖ్‌నగర్: సోషల్ మీడియా వేదికగా పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేషలు గురువారం ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, సాజీద్, రామాచారి, శేఖర్, వెంకటేష్ గౌడ్, కొంద్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీరాములు, జగన్, దీపు, రమేష్, ఊర్మిళ, అనురాధ, యాదమ్మ, రుక్నియా పాల్గొన్నారు.

సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాంకు...

చైతన్యపురి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బోయిన మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. పలువురు నాయకులతో కలిసి సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సీతారాంకు శ్రీవాణిపై పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. నాయకులు బేర బాలకిషన్, లోకసాని కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కడారి యాదయ్య, ప్రత్యూష, మధునాగుల మహేందర్, ఫయాజ్ అలి తదితరులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు నర్సింహారెడ్డి



చంపాపేటలో కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మంగ మధుసూదన్‌రెడ్డి



బీఎన్‌రెడ్డి నగర్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బీజేపీ నేత శ్రీనివాస్‌రెడ్డి

స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద

స్వామి వివేకానంద జయంతిని ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు ప్రాంతాల్లో జాతీయ సమైక్యత ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... స్వామి వివేకానంద తన స్ఫూర్తిదాయక ప్రసంగాలతో భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. ఆయన ప్రసంగాలు, ఆయన జీవనం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొన్నారు. - ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్



నాగోలు బండ్లగూడలో నిర్వహించిన జాతీయ సమైక్యత ర్యాలీలో పాల్గొన్న ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్



కొత్తపేటలో సామ రంగారెడ్డి, కార్పొరేటర్ పవన్‌కుమార్...



విజయపురి కాలనీలో కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి, బీజేపీ నేత కటకం నర్సింగ్‌రావు...



కుర్మగూడ డివిజన్ పూలతోట చౌరస్తాలో...



సైదాబాద్‌లో సంరెడ్డి సురేందర్‌రెడ్డి



ప్రెస్‌కాలనీలో కార్పొరేటర్ శ్వేతమధుకర్‌రెడ్డి



యాకత్‌పురా బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి



అక్బర్‌బాగ్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో...



నివాళులర్పిస్తున్న మూసారంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ప్రజల కోసం ఆలోచించే వాడే నాయకుడు

మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మన్సూరాబాద్‌: వ్యక్తిగత కుటుంబం కోసం కాకుండా సమాజం కోసం ఏమి చేస్తున్నామని ఆలోచించి నిస్వార్థంగా, నిజాయితీతో ప్రజల కోసం ఆలోచన చేసే వాడే నాయకుడని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ సహారాస్టేట్స్ కాలనీ చౌరస్తా వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన వివేకానంద జయంతి ఉత్సవాల్లో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమానికి అయనతో పాటు ప్రధానవక్తగా ఆలపాటి హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయటానికి మాత్రమే రాజకీయాల్లోకి రావాలని, నేడు రాజకీయం వ్యాపారంగా మారిందన్నారు. ఆదర్శవంతంగా జీవించడమే వివేకానందుడి మార్గమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోసమే రాజీనామా చేశానని, చరిత్రలో ఎప్పటికి ధర్మమే విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు వంగ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాయకులు నాంపల్లి రామేశ్వర్, గంగదాసు కృష్ణారెడ్డి, ఎంజాల జగన్, నవీన్‌గుప్తా,హరీష్‌రెడ్డి, నాగిరెడ్డి సమీప కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం

వివేకానందుడిని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. సహారాస్టేట్స్‌కాలనీ రెండవ గేటు వద్ద వివేకానంద విగ్రహానికి గురువారం ఆయన పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, పార్థసారధి, చంద్రారెడ్డి, భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' నిర్వహణపై ఎమ్మెల్యే బలాల సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: పంజేషాహలోని కార్యాలయంలో గురువారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయం.. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు కొనసాగనున్న కంటివెలుగు ప్రోగ్రామ్‌కు అవసరమైన కార్యాచరణ చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో డివిజన్ల వారీగా కమ్యూనిటీ హాళ్లల్లో 10 కంటి వెలుగు శిబిరాలను సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు సయ్యద్ మినాజుద్దీన్, అబ్దుల్ సలామ్ షాహీద్, జీహెచ్ఎంసీ సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్, డిప్యూటీ డీఎంహెచ్ఓ బ్రిజున్నీసా, యూడీసీ ఆఫీసర్ యుగంధర్‌రెడ్డి, వైద్య అధికారులు పాల్గొన్నారు.

కమనీయం.. మల్లన్న కల్యాణోత్సవం



మల్లన్న కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లో స్వయంభుగా వెలిసిన శ్రీమల్లికార్జున స్వామి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. మల్లన్న స్వామి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలు, పూలతోరణాలతో ఆలయాన్ని అలంకరించారు. గురువారం తెల్లవారుఝామున స్వామివారికి మేలుకొలుపు అనంతరం అభిషేకాలు, అలంకరణ చేశారు. మధ్యాహ్నం శ్రీబలిజ మేడలాదేవి, శ్రీగొల్ల కేతమ్మ సమేత మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థానం సిబ్బంది అన్నిఏర్పాట్లు చేశారు. స్వామివారి కల్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కల్యాణోహోత్సవంలో సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మీడియా ప్రతినిధి లింగాలహరిగౌడ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.ఎస్.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

కిండర్ క్లే ప్రీ స్కూల్‌లో సందడే సందడి

నాగోలు: న్యూనాగోలులోని కిండర్ క్లే ప్రీ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బుల్లి తెర హాస్య నటుడు జీవ, పాఠశాల కరస్పాండెంట్ మోర సునీల్, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



న్యూ నాగోలు కాలనీలోని కిండర్ క్లే ప్రీ స్కూల్‌లో...

పాఠశాలల్లో సందడిగా సంక్రాంతి



సంక్రాంతి సంబరాలలో దిల్‌సుఖ్‌నగర్ రవీంద్రభారతి విద్యార్థులు



మూసారంబాగ్ శ్రీచైతన్య స్కూల్‌లో...

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ రవీంద్రభారతి స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంప్రదాయదుస్తుల్లో, హరిదాసు, రైతుల వేషధారణలతో విద్యార్థులు సందడి చేశారు. రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. బొమ్మల కొలువు, ఆట, పాటలు, లఘు నాటికల రూపంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పాఠశాల జోనల్ డీన్ జ్యోతి, ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ... పిల్లలకు దేశ పండగల విశిష్టత, ప్రాధాన్యతను వివరించారు.

మూసారంబాగ్ శ్రీచైతన్య స్కూల్‌లో...

మూసారంబాగ్ శ్రీచైతన్య స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె వాతారణం ప్రతిబింబేలా ఏర్పాటు చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ భువనేశ్వరి, ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రవీణ్, కో ఆర్డినేటర్ రఘువంశీ, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, డీన్ గిరి తదితరులు పాల్గొన్నారు.

చంచల్‌గూడ పాఠశాలలో...

చంచల్‌గూడ: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని చంచల్‌గూడలోని కాలేడేరా ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోగి మంటల చుట్టూ సాంప్రదాయ నృత్యాలు చేశారు. విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి భోగిపండ్లు చల్లారు. ఉపాధ్యాయులు జయలక్ష్మీ, అమ్మాజీ, సుజాత, నిర్మల, రేష్మ, ఆకుల విజయలక్ష్మీ, మల్లేష్, మానస పాల్గొన్నారు.

గీతాంజలి ఉన్నత విద్యాలయంలో...

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ సరస్వతీనగర్ కాలనీలోని గీతాంజలి ఉన్నత విద్యాలయంలో సంక్రాంతి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ప్రదర్శించిన ముగ్గులు, చెరుకుగడలు, భోగి పళ్ల పోయడం, కుండలో పాలు పొంగించడం వంటివి చూపరులను ఆకట్టుకున్నాయి.



కాలేడేరా ప్రభుత్వ పాఠశాలలో...



గీతాంజలి ఉన్నత విద్యాలయంలో...

మదిదోచే రంగవల్లులు

ముగ్గుల పోటీలకు విశేష స్పందన



రంగవల్లులను తీర్చిదిద్దుతున్న విద్యార్థినులు, మహిళలు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. పాఠశాల కరస్పాండెంట్ లలితారెడ్డి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ క్రీడా ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మహిళలు, పాఠశాలల విద్యార్థినులు ముగ్గుల పోటీలో పాల్గొని తాము ఎంచుకున్న అంశాలను అదమైన రంగురంగుల ముగ్గుల రూపంలో తీర్చిదిద్ది చూపరులను ఆలోచింపజేశారు.

విజేతలు వీరే...

ముగ్గుల పోటీలలో 13 మంది మహిళలు, 52 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులను నిర్వాహకులు విద్యావేత్త లెక్కల కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థినుల విభాగం నుంచి ప్రథమ బహుమతిని పదవ తరగతి విద్యార్థిని లక్ష్మీతనూజ, ద్వితీయ బహుమతిని మూడవ తరగతి చెందిన మానస, తృతీయ బహుమతిని ప్రణతి, కన్సొలేషన్ బహుమతులను శిరీష, జాగృతిలు కై వసం చేసుకున్నారు. మహిళా విభాగం నుంచి ఇంద్రాణి, పద్మావతి, వరలక్ష్మి, హేమలత బహుమతులను కైవసం చేసుకున్నారు.

ఎస్ఎస్ బ్రిలియంట్ హైస్కూల్‌లో...

చైతన్యపురి: న్యూ గడ్డిఅన్నారం కాలనీలోని ఎస్ఎస్ బ్రిలియంట్ హైస్కూల్‌లో చిన్నారులు ముగ్గుల పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు తీర్చిదిద్దారు. పోటీలో గెలుపొందిన విజేతలకు కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌బ్రిలియంట్ పాఠశాలలో విజేతలకు బహుమతులిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి



సంక్రాంతి ముగ్గును తీర్చిదిద్దుతున్న విద్యార్థిని లక్ష్మీతనూజ

మరణిస్తూ మరికొందరి జీవితాల్లో వెలుగు



శివతేజ (ఫైల్)

మన్సూరాబాద్‌: తాను మరణిస్తూ మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాడు కట్ట శివతేజ. వివరాలివీ... నల్లగొండ పట్టణం రామగిరి ప్రాంతానికి చెందిన కట్ట శివతేజ(36) ఈ నెల 9న రాత్రి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడు. తలకు తీవ్రమైన గాయాలవడంతో వెంటనే శివతేజను ఎల్‌బీనగర్‌లోని కామినేని హాస్పిటల్స్‌కు తరలించారు. మూడు రోజుల చికిత్స అనంతరం ఈనెల 11న బ్రెయిన్‌డెడ్ అయినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న జీవన్‌ధాన్ ప్రతినిధులు శివతేజ భార్య మాధురి, తల్లిదండ్రులు శంకరయ్య, విజయలను కలిసి అవయవ దానంపై అవగహన కల్పించారు. దీంతో శివతేజ కుటుంబ సభ్యులు శివతేజ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బ్రహ్మయ్య తదితరులు

నాగోలు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను రజకులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా అన్నారు. మన రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పెద్దపూరే బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను గురువారం కొత్తపేటలో రంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, కొత్తపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, బీజేపీ నాయకులు ఎలిమినేటి జంగారెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.

CITATION

IN THE COURT OF HONBLE 3rd ADDL. SENIOR CIVIL JUDGE AT: RAICHUR.

OS No.120/2020

Badayya Gouda S vs N S Narass Reddy and others

CLAIM :: FOR DECLARATION AND INJUNCTION

NOW You the Defendant No.2 mentioned hereunder : Basheed Baba S/o Mohammad Hussain, aged about 66 years. Occ:Business, R/o;H.No. 12-3-52/A-52, Kishanbag, Hyderabad.

MENTIONED IN THE O.S.No.120/2020 on the file of above said court: WHEREAS the plaintiff has instituted an original suit against you i.e defendant No.2 under O.S No:120/2020. Therefore you the defendants No.2 above mentioned is hereby summoned to appear in this court, in person or by pleader duly registered and authorized to appear on behalf of you on 23-02-2023 at 11 A.M before the Honble 3rd Addl Senior Civil Judge, Raichur and able to answer all the materials and queries concerned to the said case.

As the said day if fixed for your appearance and passed for further proceedings of the suit. You must appear to produce on that day with all witness, documents, statements upon which evidence / base and all which you intend to rely upon in your defence in the court of law.

Take notice in default of your appearance on that day mentioned, the suit will be heard and determined in your absence.

Given under my hand and seal of this court on this 10th day of Jan 2023

Raichur
Date : 03-01-2023
Through
Sd/- (C.Keshava Rao)
Advocate for plaintiff.

// By the order of the Court //
Sd/- (Nagaraj)
Chief Ministerial Officer
Prl Senior Civil Judge
Court, Raichur

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE: RR.DISTRICT COURT AT:: NTR NAGAR

E.P.No. 167 of 2016

IN

ABR/CF/No. 313 of 2014

Between:

M/s. Margadarsi Chit Fund Limited ...Decree Holder

and

Mrs.G.Vijay Lakshmi & Others ...Judgment Debtors

To

Mr.M.Shyam Prasad, S/o.M.Laxmi Narasaiah, R/o.H.N0.16-2-740/69/A. Opp:Hanuman Temple, Gaddi Annaram, Dilsukhnagar, R.R.District.

..JD.No.05

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.50,03,065/-. Auction is going to be held on **30.01.2023** at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR No.5 Mr.M.SHYAM PRASAD REGISTERED VIDE DOCUMENT No 3423/2012 DT.26.03.2012 SCHEDULE "A" PROPERTY LAND COVERED BY SANCTION PLANS

All that the part and parcel of the Plot No.A/525 Eastern part admeasuring 233 Sq.Yds out of 300.Sq.Yds and Plot No.A/526 admeasuring 227 Sq.Yds total land admeasuring 460.Sq.Yds or 284.60 Sq.Mtrs in Survey Nos.243 to 248 situated at Green Park Colony of Karmanghat Village Saroornagar Revenue Mandal, Ranga Reddy District Greater Hyderabad Municipal Corporation within the limits of L.B.Nagar Circle are bounded as follows:- North : 30' Wide Road, South : Plot No.527, East : Plot No.88 (Part) of, West : Plot No.525 Western Part Lingojiguda Village

SCHEDULE "B" PROPERTY DESCRIBING THE PREMISES TO BE SOLD

All that the part and parcel of the Flat bearing No.302 in the Third Floor with a built up area of 1255 Sq.fts (including common areas and car parking) in the LAHARI CLASSIC along with an undivided share of 58 sq.yds or 48.49 sq.mtrs out of the total extent of 460 sq.yds on Plot No.A/525 Eastern Part and Plot No.A/526 in Survey Nos.243 to 248 in Ward No.8, Block No.8 situated at Green Park Colony of Karmanghat Village, Saroornagar Revenue Mandal, R.R.District Greater Hyderabad Municipal Corporation, within the limits of L.B.Nagar Circle are bounded as follows:- North : Open to sky, South : Open to sky, East: Stair Case & Corridor, West : Open to sky

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

((BY ORDER OF THE COURT))

Sd/- K.YADAGIRI RAO,
ADVOCATE FOR DHR,
104, Adithya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad.

NTR Nagar
Date: